# యేసు తరచుగా గృహాలను దర్శించాడు

పిల్లలకు బోధించేవారు V2bని అధ్యయనం చేయాలి.

**ప్రార్థన :** ప్రియమైన ప్రభువా, నీవు మా మధ్య జీవించడానికి మరియు మా గృహాలను దర్శించడానికి ఈ లోకానికి వచ్చావు. ఆ విధంగా మాపట్ల నీకున్న ప్రేమను వ్యక్తపర్చావు. మరియు మాకు రక్షణ నిచ్చావు. చాలా మంది నిన్ను గుర్తించలేదు, నిన్ను స్వీకరించలేదు. నీవెవరో గుర్తించడానికి మాకు సహాయం చేసినందుకు వందనాలు. నీ అవసరత ఉన్న గృహాలకు నీ సువార్తను తీసుకొని వెళ్ళడానికి మాకు సహాయం చేయి.

1. **యేసు మాదరిని అధ్యయనం చేయడం మరియు ప్రార్థించడం ద్వారా మీ మనసును సిద్ధపర్చుకొండి.**

   జక్కయ్యకు మరియు అతని కుటుంబానికి రక్షణ ఎలా వచ్చిందో **లూకా 19:1-10** చదివి తెలుసుకొండి.

- యేసు పట్ల మరియు ఆయన బోధపట్ల జక్కయ్య ఏ విధంగా ఆసక్తి కనపర్చాడు? *(3వ వచనం చూడండి)*
- యేసు తన ప్రేమను మరియు క్షమాపణను జక్కయ్యకు ఎలా చూపెట్టాడు? *(5వ వచనము)*
- యేసు జక్కయ్యతో మాట్లాడిన మాటలు విని అందరు ఎందుకు ఆశ్చర్యపడ్డారు? *(7వ వచనము)*
- జక్కయ్య తన పశ్చాత్తాపాన్ని మరియు కృతజ్ఞతను ఎలా వ్యక్తపర్చాడు? *(8 వచనము)*
- యేసు జక్కయ్య ఇంటికి వస్తానని ఎందుకన్నాడు? *(10వ వచనం చూడండి)*

**అపొస్తలుల కార్యములు 10వ అధ్యాయం** చదివి, కొర్నేలీ ఇంటికి మరియు అతని బంధువులకు, స్నేహితులకు రక్షణ ఎలా వచ్చిందో కనుగొనండి.


- యూదా ఆచారాలను పాటించని వారి ఇంటిని దర్శించడానికి దేవుడు పేతురును ఎలా సిద్ధం చేశాడు?
  *(9-16 వచనాలు చూడండి)*
- కొర్నేలీ ఇంటికి పేతురుతోపాటు ఎవరు వెళ్ళారు?
  *(23వ వచనం)*
- కొర్నేలీ ఇంటిలో ఎవరెవరు పేతురు కొరకు ఎదురుచూస్తున్నారు?
  *(24వ వచనము)*
- పేతురు తన సందేశాన్ని ఇవ్వక ముందు ఏంచేశాడు?
  *(29వ వచనం చూడండి)*
- పేతురు యేసును గూర్చి చెప్పిన మాటలేమిటి?
  (38-43వ వచనాలు)
- కొర్నేలీ తన కుటుంబం మరియు స్నేహితులతో పాటు ఎంత త్వరగా బాప్తీస్మం తీసుకొన్నాడు?
  *(47 మరియు 48 వచనాలు చూడండి)*
- పేతురు మరియు యొప్పే నుండి వచ్చిన అతని సహాయకులు వారికి బాప్తీస్మమిచ్చిన తర్వాత ఏం చేశారు?
  *(48వ వచనం చూడండి)*

గృహాలను దర్శించడంలో మరొక ఉద్దేశ్యాన్ని **అపొస్తలుల కార్యములు 9:32-43**లో చూడండి.

2. **మీ జతపనివారితో కలసి వారమంతటి కొరకు కార్యక్రమాలు రూపొందించుకొండి.**

   మీ సహవాసంలోని సభ్యుల గృహాలను దర్శించడానికి ప్రణాళిక తయారు చేసుకొండి. మీ మాదిరి నుండి వారు

నేర్చుకొనగలుగునట్లు మీతోపాటు ఇతరులను కూడ తీసుకొని వెళ్ళండి. సంఘంలోని అన్ని కుటుంబాలను క్రమంగా దర్శించే విధంగా సంఘ సభ్యులను తయారుచేయండి.




అనారోగ్యంగా ఉన్నవారిని, సమస్యలతో పోరాడుతున్న వారిని దర్శించండి. వారి కొరకు ప్రార్థించండి.

ఎవరి బంధువులు మరియు స్నేహితులు ఇంకా క్రీస్తు నెరగకుండా ఉన్నారో వారి గృహాలను దర్శించండి. వారికి క్రీస్తును గూర్చి చెప్పండి. మీతోపాటు మరికొందరిని తీసుకొని వెళ్ళండి అలాగే వారితోపాటు వారి బంధువుల ఇండ్లకు, స్నేహితుల ఇండ్లకు మీరూ వెళ్ళండి. క్రొత్తగా విశ్వాసంలోకి వచ్చిన వారిని సాక్ష్యం చెప్పడానికి సిద్ధపర్చండి. యేసు వారికొరకు ఏం చేశాడో చెప్పగలిగేలా చూడండి. అప్పుడు వారు తమ సాక్ష్యాన్ని స్నేహితులకు వారి కుటుంబాలకు చెప్తారు.

**3. మీ జతపనివారితో కలిసి ఆరాధన సమయం కొరకు కార్యక్రమం రూపొందించండి.**

ప్రస్తుత అవసరాలకు మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

కొర్నేలు ఇంటికి సువార్తను తీసుకొని వెళ్ళిన పేతురు మరియు అతని బృందం యొక్క కథను చెప్పండి లేదా నాటికగా ప్రదర్శించండి.

ఈ పాఠం మొదటి భాగంలోని ప్రశ్నలడగండి.

క్రింది విషయాలు వివరించండి.

- ఒకరినొకరు ప్రోత్సహించుకోవడానికి మరియు ఒకరికొరకొకరం ప్రార్థించడానికి మనం ఒకరి గృహాలను ఒకరం దర్శించాలి.
- గృహాలను దర్శించడానికి ఒంటరిగాకాక జతలు జతలుగానో లేదా చిన్నచిన్న గుంపులుగానో వెళ్ళాలి.
- పుకార్లకు అవకాశం ఇవ్వకుండా ఉండడానికి ఒక పురుషుడు ఒంటరిగా ఉన్న స్త్రీ ఇంటికి దర్శించడానికి వెళ్ళకూడదు.

విశ్వాసులను ప్రోత్సహించి, వారి కొరకు ప్రార్థించడానికి పేతురు విశ్వాసుల గృహాలను దర్శించేవాడు. మరణించిన ఒక సహోదరిని తిరిగి లేపడానికి దేవుడతన్ని వాడుకొన్నాడు.

పేతురు కొర్నేలీ ఇంటికి వెళ్ళినట్టుగా మనం కూడ క్రీస్తునెరుగని వారి ఇండ్లను దర్శించాలి. పేతురు కొర్నేలుకు యేసును గూర్చి ఒక సాధారణమైన సందేశం ఇచ్చాడు. క్రీస్తు నెరుగని వారి ఇండ్లను దర్శించేటప్పుడు మనం అదే సందేశాన్ని ఉపయోగించవచ్చు.

పేతురు యేసును గూర్చి చెప్పిన ప్రాముఖ్యమైన విషయాలు :

**a)** మానవులందరూ ఆయనను తెలుసుకొని రక్షించబడాలని దేవుడు కోరుతున్నాడు. (34–26 వచనాలు)

**b)** దేవుడు యేసును పరిశుద్ధాత్మతోనూ శక్తితోనూ ఎందుకు అభిషేకించాడంటే మంచి చేయడానికి రోగులను స్వస్థపర్చడానికి మరియు అపవిత్రాత్మలచేత పీడించబడుతున్న వారిని విడుదల చేయడానికి (37–38 వచనాలు)

**c)** ప్రజలు యేసు మరణం, పాతిపెట్టబడడం మరియు ఆయన పునరుత్థానుడైన తర్వాత తిరిగి అందరికీ కనబడడం వంటి విషయాలకు సాక్షులుగా నిలిచారు. (39–41 వచనాలు)

**d)** ఎన్నో ఏళ్ళ క్రితం ప్రవక్తలు చెప్పినట్టుగా యేసు తన నామంలో మనకు పాపక్షమాపణ దయ చేశాడు. (43వ వచనాల)

**e)** యేసు తన సువార్తను ప్రతి ఒక్కరితో పంచుకోవాలని ఆజ్ఞాపించాడు. (42వ వచనం)

**1 పేతురు 4:8–9** చదివి, ఆతిథ్య మిచ్చే గృహాలను దేవుడు ఆశీర్వదిస్తాడని వివరించండి.



**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి లూకా 7:26–50 చదవండి. తన కన్నీళ్ళతో యేసు పాదాలు కడిగిన స్త్రీ కథ దానిలో వ్రాయబడింది. మనం యేసు సన్నిధికి వచ్చినప్పుడు, పరిశుద్ధాత్ముడు మన పాపాలను బట్టి మనలను ఒప్పిస్తాడు మనం మన పాపాలను ఒప్పుకొని దేవుడిచ్చే పాపక్షమాపణ ఎంత గొప్పదో జ్ఞాపకముంచుకోవాలి. మనం మన పాప స్వభావాన్ని ఎంత ఎక్కువగా గుర్తిస్తే ఆయన గొప్ప కృపపట్ల అంత ఎక్కువగా కృతజ్ఞతను కలిగి ఉంటాం. మరియు అంత ఎక్కువగా ఆయనను ప్రేమిస్తాం.

పిల్లలు తాము తయారుచేసుకొన్న నాటికను ప్రదర్శించేలా చూడండి. వారు కవితలు చదవవచ్చు లేదా ప్రశ్నలడగవచ్చు.

ఇతరుల గృహాలను దర్శించినప్పుడు దేవుడు వారి గృహాలలో తమనెలా వాడుకొన్నాడో మరియు ఇతరులు తమ గృహాలను దర్శించినప్పుడు తాము ఆతిథ్యమిచ్చినందువల్ల ఎంతగా ఆశీర్వదించబడ్డారో విశ్వాసులు సాక్ష్యమివ్వాలి. లేదా నివేదికలను సమర్పించాలి.

ఇద్దరు లేదా ముగ్గురు ఒక గుంపుగా ఏర్పడి ఒకరి కొరకొకరు ప్రార్థించండి, ఒకరికొకరు సలహాల నివ్వండి మరియు ఒకరినొకరు దర్శించడానికి ప్రణాళికలు తయారు చేసుకొండి. అలాగే ఇంకా యేసును నమ్మని వారి ఇండ్లను దర్శించే కార్యక్రమం కూడా రూపొందించుకొండి.

**యోహాను 1:14**ను అందరూ కలిసి కంఠస్థం చేయండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net